సంపుటము-III

నెం. 5

11 మార్చి, 1989
శనివారము
(శక సం. ౧౯౧౦ ఫాల్గుణ ౨౦)

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపములు

## అధికార నివేదిక

### విషయసూచిక

| | | పేజి నెం. |
|---|---|---|
| 1. | ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు. .. | 665 |
| 2. | స్వల్ప వ్యవధి ప్రశ్న—వాగ్రూప సమాధానములు. .. | 689 |
| 3. | సంతాప ప్రతిపాదన | |
| | —ఆంధ్రప్రదేశ శాసన సభ్యులు శ్రీ ఈపూరు సుబ్బారావు మృతిపట్ల సంతాపము. .. | 699 |
| 4. | సభా కార్యక్రమము. .. | 703 |
| 5. | రూలింగు : | |
| | —బడ్జెటు ప్రతిపాదనలు ముందుగా వెల్లడికావడం — సభాహక్కుల ఉల్లంఘన గురించి. .. | 706 |
| 6. | సభా సమక్షములో వుంచిన పత్రములు. .. | 715 |
| 7. | ప్రభుత్వ బిల్లులు : | |
| | (1) 1989 సం. ఆంధ్రప్రదేశ వేతనములు, పింఛను చెల్లింపు మరియు అనర్హతల తొలగింపు (రెండవ సవరణ) బిల్లు. (ప్రవేశ పెట్టబడినది) .. | 716 |
| | (2) 1989 సం. హైదరాబాదు మహానగర నీటి సరఫరా మరియు మురుగు కాల్వల బిల్లు. (ప్రవేశ పెట్టబడినది) .. | 717 |

(తరువాయి 2వ పేజీ)

ఆంధ్ర ప్రదేశ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరు గారిచే శాసన సభ ముద్రణాలయము, హైదరాబాదు నందు ముద్రించబడినది.
1990

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ జి. నారాయణరావు |
| ఉప సభాపతి | : | శ్రీ ఎ. వి. సూర్యనారాయణ రాజు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ కె. ఎర్రన్నాయుడు |
| | | శ్రీమతి ఎ. భానుమతి |
| | | శ్రీ పి. చంద్రశేఖర్ |
| | | శ్రీ కె. సుబ్బారెడ్డి |
| | | శ్రీ డి. శ్రీపాదరావు |
| | | శ్రీ ఎన్. జనార్ధన్ రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ సి. వెంకటేశన్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎ. వి. జి. కృష్ణమూర్తి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ శాస్త్రి |
| | | శ్రీ వి.వి.కె.ఎల్.ఎస్.వి. రాఘవశర్మ |
| | | శ్రీ కె. ఆర్. గోపాల్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి. మురళీధర రావు |
| | | శ్రీ వి.వి. భాస్కరరావు |
| | | శ్రీ ఎన్. సూర్యనారాయణ మూర్తి |
| | | శ్రీ బి. కె. రామారావు |
| | | శ్రీమతి ఎస్. జి. సుమిత్రాబాయి |
| | | శ్రీ ఎ. ఈశ్వరశాస్త్రి |
| | | శ్రీ ఎ. పద్మనాభన్ |
| | | శ్రీ జి. సూర్యనారాయణ రెడ్డి |
| | | శ్రీమతి ఎం.వి.ఎస్. జయలక్ష్మి |
| | | శ్రీ ఎం. హెచ్. కేశవరావు |

(మొదటి పేజీ తరువాయి)

పేజీ నెం


8. సభా కార్యక్రమము .. 717

9. 1989-90 సంవత్సరమునకు బడ్జెటు :
గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు. (ఐదవ రోజు) .. 718-74

(1) అభ్యర్థన నెం. XIVI-సర్వే గణాంక వివరములు. ..

(2) అభ్యర్థన నెం. VIII-వాణిజ్య పన్నుల నిర్వహణ. ..

(3) అభ్యర్థన నెం. XXX-దేవాదాయ, ధర్మాదాయశాఖ నిర్వహణ.

(4) అభ్యర్థన నెం. VII-ఆబ్కారీ శాఖ నిర్వహణ. ..

(5) అభ్యర్థన నెం. XLIX-స్థానిక సంస్థలు, పంచాయతీరాజ్ సంస్థలకు నష్టపరిహారాలు మరియు కేటాయింపులు. ..

(6) అభ్యర్థన నెం. V-రెవెన్యూశాఖ మరియు జిల్లా నిర్వహణ ..

(7) అభ్యర్థన నెం. VI-స్టాంపులు, రిజిస్ట్రేషను. ..

(8) అభ్యర్థన నెం. XXVII-సహాయ, పునరావాస కార్యక్రమాలు.

(9) అభ్యర్థన నెం. XXIX-ప్రకృతి వైపరీత్యాల సంభవించినపుడు సహాయం.


(కొనసాగుతున్నది)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(పన్నెండవ సమావేశము: పదహారవ రోజు)

శనివారము, 11 మార్చి, 1989

(సభ ఉదయం 8-30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

ప్రశ్నలు-వాగ్రూప సమాధానములు.

### నల్గొండ జిల్లా, మల్కాపూర్ గ్రామంలో భూమి అక్రమ అమ్మకం

141—

*10019-శ్రీ ఎన్. రాఘవరెడ్డి (చెన్నూరు):— రెవెన్యూశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నల్గొండ జిల్లా, చౌటుప్పల్ మండలం, మల్కాపూర్ గ్రామంలోని 1400 ఎకరాల నిర్వాసిత భూమిని, సహకార కౌలుదార్ల వ్యవసాయ సంఘ నిర్వాహక వ్యక్తులు అమ్ముతున్న విషయం వాస్తవమేనా; అయినచో, ఆ భూమి అమ్మకాన్ని రద్దు చేయుటకు తీసుకొన్న చర్యయేమి;

(ఆ) సంఘంలో సభ్యత్వానికి దరఖాస్తు చేసికొన్న అర్హతగల వ్యక్తులందరికీ ఆ సంఘంలో ప్రవేశం లభించిందా; లేనిచో, అందుకు గల కారణము లేవి?

రెవెన్యూ శాఖ మంత్రి (శ్రీ డి. వీరయ్య చౌదరి):— (అ) కాదండీ.

(ఆ) లేదండీ. సంఘంలో సభ్యత్వానికి 148 మంది వ్యక్తులు దరఖాస్తు చేశారు. అయితే, ఈ 148 మంది సంఘ ప్రయోజనాలకు విరుద్ధంగా పని చేశారన్న కారణంగా వారిని మేనేజింగు కమిటీ చేర్చుకోలేదు. అటువిమ్మట హైదరాబాదులోని రాష్ట్రసహకార వ్యవసాయ సంఘాల సమాఖ్య స్పెషల్ క్యాటగిరి డెప్యూటీ రిజిస్ట్రారు-మేనేజింగు డైరెక్టరు నిర్వహించిన విచారణలో సదరు 148 మందిలోను 105 మంది మాత్రమే సభ్యత్వానికి అర్హులని వెల్లడైంది.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి:— మంత్రిగారు లేదని సమాధానం చెప్పారు ఎవాక్యూ ప్రాపర్టీ అంటే పాకిస్తాన్‌కి వెళ్ళిన వారి యొక్క ప్రాపర్టీ 1500 ఎకరాలు, వీరు స్వాధీనం చేసుకుని అమ్ముకుంటున్నప్పుడు జిల్లా కలెక్టరు వెళ్ళి ఆపి దానిని తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నిస్తే, హైకోర్టు నుం-

* An asterisk before the name indicates confirmation by the memb

స్టే తెచ్చారు. తరువాత తిరిగి హైకోర్టు నుంచి స్టే వెకేట్ చేయడానికి కూడా ప్రయత్నం జరిగింది. వెకేట్ చేయడం కూడా జరిగింది. లేదని మంత్రిగారు సమాధానం చెబితే, ఏం మాట్లాడాలో అర్థం కావడం లేదు. ఎకరం రు. 80 వేల చొప్పున అమ్ముకుంటూ ఉంటే, ఏమీ లేదంటే ఎట్లా? ప్రభుత్వం ఆస్తి 1500 ఎకరాలు పోతుంటే పట్టించుకోక పోతే ఎట్లా? రెండో విషయం. ఈ 143 మంది వ్యక్తులు-అసలు ఈ సొసైటీ సంగతి ఏమిటి? ఈ సొసైటీకి సీలింగుకి మించిన భూమి, 23 వందల ఎకరాలను ఇచ్చారు. 100 ఎకరాలు, 70 ఎకరాలు, 50 ఎకరాలు గల వారికి తిరిగి ఆ 23 వందల ఎకరాలను ఇచ్చారు. ఇది ఎట్లా? సీలింగ్ రూల్ ప్రకారం 5 ఎకరాలలోపు వారికి తలా 5 ఎకరాల చొప్పున ఇవ్వాలి. ఎసైన్ చేసి అందరిని కలిపి, సొసైటీ చేసి సాగు చేసుకోవడానికి అవకాశం ఇవ్వాలి. 5 ఎకరాల మెట్ట, రెండున్నర ఎకరాల మాగాణి లోపు ఇవ్వాలి. చెన్నారెడ్డిగారి కాలంలో 22 ఎకరాలు ఇచ్చి, తరువాత పట్టాలు ఇవ్వమన్నారు. పట్టాలు ఇవ్వకపోగా, అర్హులైన వారికి కాకుండా కొంతమంది స్వార్థపరులకు, బాగా డబ్బు ఉన్న వారికి పోవడంతో వారు అనుభవిస్తున్నారు. ఇట్లా అని విచారణ చేయించాలి అంటే విచారణ చేశారు. 143 మందిని చేర్చుకోకపోవడానికి కారణం అదే అంటున్నారు. వాస్తవంగా ఇది కో ఆప్ సొసైటీ ఎందుకంటే పేదలకు, 5 ఎకరాలలోపు వారికి కాకుండా 100 ఎకరాలు 50 ఎకరాలు కలిగి డాక్టర్లుగానూ, ఉద్యోగాలు చేసుకునే వారుగానూ ఉన్న వారికి 22 వందల ఎకరాలు సొసైటీ పెట్టి ప్రభుత్వ భూమి తీసుకున్న పద్ధతి, 15 వందల ఎకరాలు ఎవాక్యూ ప్రాపర్టీని స్వాధీనం చేసుకొని, అమ్ముకున్న పద్ధతిలో 8 వేల ఎకరాలు కాజేస్తుంటే ఏమీ లేదనే పద్ధతిలో సమాధానం చెపితే ఎట్లా? కనుక మంత్రిగారు లోతుగా విచారిస్తారా? ఇప్పుడు మంత్రిగారి వద్ద సమాచారం ఉంటే చెప్పండి.

శ్రీ డి. వీరయ్య చౌదరి :— లోతుగా తెలుసుకునే తెలియచేస్తాను. ఇది నిర్వాసిత భూముల చట్టం క్రింద ఏర్పాటు చేసిన భూమి. కాందిశీకులుగా పాకిస్తాన్ నుంచి మన దేశానికి వస్తే, వారికి గాను ఏర్పాటు చేసిన భూమి. 14,007 ఎకరాలు (18 కుంటలు) భూమి అయితే దానిలో 8 వందల 1 ఎకరం 11 కుంటలు) ఇదివరకే ముగ్గురికే కేటాయించారు. 1954-58-60 సంవత్సరాలలో వారి ముగ్గురికి కేటాయించగా మిగిలిన 8 వందల 6 ఎకరాల భూమి టెనెంట్స్ కో ఆపరేటివ్ సొసైటీగా ఫార్మ్ చేసి ఇవ్వడం జరిగింది. ఈ సొసైటీ వారు 197 ఎకరాలను ఇదివరకు ఎవరికైతే 600 ఎకరాలలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు ఇచ్చారో దానిలో 197 ఎకరాలను వారు ఒకరి నుంచి కొనడం జరిగింది. మిగిలిన 860 ఎకరాలకు సంబంధించి ఎవరూ కూడా ఎసైన్ చెయ్యడానికి చట్ట ప్రకారం అధికారం లేదు, ఇది నిర్వాసితుల కోసం ఏర్పాటు చేసిన భూమి. ఈ ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని దీనికి అన్వయించి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే అవకాశం లేదు, ఈ సొసైటీ మీద ఇదివరకే విచారణ చేయడం. సొసైటీ లిక్విడేట్ చేయాలని సిఫార్సు చేయడం జరిగిందనే విషయం చెప్పడం, జరిగింది. సభ్యత్వం విషయంలో [illegible] సభ్యత్వం అన్నది, సభ్యత్వం చేసుకోవడం లేదనే విషయంలో ఎంక్వయిరీ [illegible] జరిగింది. స్పెషల్ కాడర్ డిప్యూటీ రిజిస్ట్రార్ ద్వారా ఎంక్వయిరీ చేయించగా, 105 మంది ఎలిజిబుల్

పర్సన్స్-ఉన్నారని చెప్పడం, వారిని చేర్చుకోవాలని ఆదేశాలు ఇస్తే రిజిస్ట్రార్ కో ఆపరేటివ్ సొసైటీకి అప్పీలు చేయడం జరిగింది. డి.ఆర్.ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని చెప్పారు. అయితే హైకోర్టు నుంచి వాళ్ళు దాని మీద స్టే ఇంజక్షన్స్ తెచ్చారు. తరువాత సొసైటీ టర్మ్ అయిపోయింది. అయితే, పర్సన్ ఇన్‌ఛార్జిని అధికారిగా వేస్తే, అతడిని ఛార్జి తీసుకోకుండా చెయ్యడానికి హైకోర్టు నుంచి తిరిగి స్టే తెచ్చారు. ఈ విషయాలు హైకోర్టులో ఉన్నాయి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—అధ్యక్షా, నేను అడిగింది వేరు ఇండివిడ్యువల్‌గా ల్యాండ్ లెస్‌కి ఎసైన్ చేయవలసిన భూమి. 22 వందల ఎకరాలను సొసైటీకి ఇవ్వడానికి వీలుందా ? సొసైటీలో భూములు గలవారికి ఈ భూమి ఎట్లా ఇస్తారు ? ఏ చట్టం క్రింద, ఏ రూలు క్రింద ఇచ్చారు ?

శ్రీ డి వీరయ్య చౌదరి :—ప్రభుత్వ భూమి ఇవ్వలేదు. అన్ అథరైజ్డుగా....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—ఎవాక్యూస్ ప్రాపర్టీ అది. నిర్వాసితులకు చట్టం క్రింద వచ్చింది 15 వందల ఎకరాలు. అది వేరు, 14,600 ఎకరాలు ముగ్గురికి ఇచ్చారన్నారు. కానీ ఆ ముగ్గురిలో ఎవరూ స్వాధీనం చేసుకోలేదు. అది వీరు స్వాధీనం చేసుకున్నారు. వారి వద్ద వీరు కొనలేదు. కాగితం లేదు. వీరే స్వాధీనం చేసుకున్నారు. ఈ నాటికి ఈ 14 వందల ఎకరాలకు వీరే పొసెషన్ మీద ఉన్నారు. మంత్రిగారు లేదు అని సమాధానం చెబుతున్నారు. 14 వందల ఎకరాలు ప్లస్ 22 వందల ఎకరాలు సీలింగ్ క్రింద భూమి అప్పచెప్పడం జరిగింది. 1400 ప్లస్ 2200 ఎకరాలు కలిపితే మొత్తం 3600 ఎకరాల భూమి చట్టవ్యతిరేకంగా, రూల్స్‌కి వ్యతిరేకంగా భూమి గల వారు 100 ఎకరాలు భూమి గల వారు కూడా, డబ్బున్న వారు కూడా అనుభవిస్తున్నారు. చట్ట ప్రకారం 5 ఎకరాల లోపు గల వారికి పంచాలి. ఆ రకంగా పంచడానికి ఆ 22 వందల ఎకరాలకు, ముఖ్యమంత్రి గారు ఆదేశాలు కూడా ఇచ్చారు. దాని ప్రకారం కలెక్టరు గారు చర్య తీసుకోమన్నారు. మళ్ళీ వారు ఏదో చేసి హైకోర్టు నుంచి స్టే తెచ్చి ఏదో ఎత్తు వేసి కొన్ని సంవత్సరాలుగా అనుభవిస్తున్నారు. హైకోర్టు కొట్టేసిన తర్వాత కూడ ప్రభుత్వం ఎందుకు స్వాధీనం చేసుకోరాదు ?

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్.టి. రామారావు) :—అధ్యక్షా, ఈ విషయం నా వద్దకు వచ్చింది వచ్చిన భూమి లేని వారికి నేను భూమి ఇచ్చాను. తప్పకుండా పట్టాలు ఇస్తామని చెప్పడం జరిగింది. ఫలానా తేదీన పట్టాలు ఇవ్వాలని కార్యక్రమం నిర్వహించినప్పుడు కోర్టు నుండి స్టే తెచ్చారు. గౌరవ సభ్యులు చెప్పినట్లు ప్రభుత్వం కూడా ఆమోదించడం జరిగింది. ఎవరినీ సమర్థించడం జరగదు, వెంటనే భూమి లేని వారికి పట్టాలు ఇచ్చే పదుపాయం కలిగిస్తాము. వెంటనే కోర్టు స్టే వెకెట్ చేయడానికి తగిన చర్యలు తీసుకొంటామని, ఆ మేరకు ఆదేశించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—ఈ 14 వందల ఎకరాల మీద స్టే లేదు. నిర్వాసితుల చట్టం క్రింద గల భూమి కాజేశారు. కలెక్టరుగారు కూడా ఆదేశించారు.

శ్రీ ఎన్. టి. రామారావు :—కలెక్టరు గారు చెప్పారు ఇవ్వమని. ప్రభుత్వం కూడా ఆదేశించింది. కాని వారు కోర్టులో లేదంటున్నారు, స్టే ఉంది.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :—స్టే లేదు. 14 వందల ఎకరాలకు స్టే లేదు.

శ్రీ ఎన్.టి. రామారావు :—దీని విషయంలో వెంటనే పరిశీలించడం జరుగుతుంది. ప్రభుత్వపరంగా ఆదేశాలు కూడా ఇస్తాము.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :—ఎన్ని సంవత్సరాలవుతుంది ?

మిస్టర్ స్పీకర్ :—ఎన్నో సంవత్సరాలక్రితం జరిగింది. 22సంవత్సరాల యింది. ఈ ప్రభుత్వం మంచి పని చేస్తున్నామంటే హర్షించాలి.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :— మంచి పనినే హర్షించకుండా ఎట్లా ఉంటాము ! ప్రశ్న వేసి సంవత్సరమయింది. సెక్రెటేరియెట్ లో కాగితం కదలదు.

8-40 గం. ఉదయం శ్రీ పి. వెంకటపతి (సత్తెనపల్లి) :—అధ్యక్షా, ఈ భూ సమస్య అనేది ప్రభుత్వ విధానానికి అద్దంలాగ ఉంది. సంబంధిత మంత్రిగారు చెప్పినదానికి చీఫ్ మినిస్టరుగారు చెప్పినదానికి ఆకాశానికి భూమికి ఉన్నంత తేడా ఉంది. అసలు ఈ భూమి జోలికి పోవడానికే అవకాశం లేదని మంత్రిగారు చెప్పారు. ఈ భూమికి పట్టాలు ఇవ్వబోతూ ఉండగా స్టే వచ్చిందని చీఫ్ మినిస్టరుగారు చెప్పారు. ఇంకొక విషయం మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఇక్కడ అర్హతగలవారిని సభ్యునిగా చేర్చుకోలేదనే మాట నిజమేనా అంటే అటువంటిదేమీ లేదని అన్నారు. 143 మందిని సభ్యులుగా చేర్చుకోలేము, ఆ తరువాత విచారణలో 105 మందిని అర్హత కలిగినవారని తేలిందని వారే చెబుతున్నారు. పక్షపాతంతో సభ్యత్వం చేర్చుకోవడమనేది ఇందులో ఇన్‌వాల్వు అయి ఉంది. నిర్వాసితుల కోసం భూమి ఎన్ని తరాలు ఉంటుంది ? శతాబ్దాల తరబడి నిర్వాసితులు అనే పేరుతో రిజర్వు అయి ఉంటుందా ? అందువల్ల నిర్వాసితులు అనే సమస్యను ఇక్కడ అడ్డం పెట్టడానికి వీలులేదు, ఇనాం ఎబాలిషను యాక్టు విషయంలో ఆంధ్ర ప్రాంతంలో ఇక్కడ కొంత తేడా ఉండవచ్చు. కాని ఈ యాక్టును సక్రమంగా అమలు పరచి పేదవారికి ఇవ్వడం లేదని అర్థం అవుతున్నది. ఈ మొత్తం భూమిలో 5 ఎకరాలమెట్ట, 2 1/2 ఎకరాల మాగాణి భూములు స్వంతంగా కలిగినవారు ఉన్నారా లేదా? 60 ఎకరాలు, 60 ఎకరాలు కలిగినటువంటివారు దీనిలో ఉన్నారా లేదా ? ఆ రకంగా ఆస్థి కలిగినవారు ఈ భూములలో ఇప్పటికీ ఉన్నటువంటివారి సంఖ్య ఎంత?

శ్రీ డి. వీరయ్య చౌదరి:—అధ్యక్షా, ప్రశ్న చూస్తే తెలుస్తుంది. అందులో సంఘంలో సభ్యత్వానికి దరఖాస్తు చేసుకున్న అర్హతగల వ్యక్తులందరికీ ఆ సంఘం ప్రవేశం లభించిందా అని అడిగారు. నేను లేదండి అని చెప్పాను. సభ్యత్వం లభించిందా అంటే లేదని చెప్పాను. తప్పు ఏమీ చెప్పలేదు. 148 మంది అప్లయిచేస్తే దానిలో 105 మంది ఎలిజిబుల్‌గా నిర్ధారించారని చెప్పాను. 1400 ఎకరాలు నిర్వాసితుల భూమి గురించి ప్రశ్న వేసారు. శ్రీ రాఘవరెడ్డిగారు మిగిలిన భూమి గురించి కూడా అడిగారు. మిగిలిన భూముల గురించి చర్యలు

తీసుకుంటామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. నివాసిత భూమి గురించి ఒంటె గవర్నమెంటు ఆఫ్ ఇండియా పర్మిషను తీసుకోవాలి, వారి అనుమతితో చేయాలి.

శ్రీ పి. వెంకటపతి :— ఈ లోపల భూస్వాములు చేసుకోవచ్చా ?

శ్రీ డి. వీరయ్య చౌదరి :— అక్కడ కలెక్టరు కస్టోడియన్ ఇదివరకు ఈ సొసైటీ కాని, మిగిలినవారు కాని ఆక్రమణ చేసిన 1400 ఎకరాలలో 806 ఎకరాలు ఎవిక్టు చేయడానికి నోటీసులు ఇవ్వడం, తరువాత పంచనామా జరిపి రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు, కలెక్టరుగారి ఉత్తర్వుల మేరకు ఎమ్.ఆర్.ఓ. గారు ఆ భూమిని స్వాధీనం చేసుకున్నటువంటి విషయం గౌరవసభ్యులకు తెలుసు.

శ్రీ పి. వెంకటపతి :— ఈ పని జరగడానికి ఎంత ప్రోసెస్ ? ఇప్పుడు కూడా వారి దగ్గరే ఉంది కదా ?

శ్రీ డి. వీరయ్య చౌదరి :— ఎవిక్టు చేయాలి.

శ్రీ పి. వెంకటపతి :— కాంగ్రెస్ ఎవిక్టు చేయలేదు, మీరు ఎవిక్టు చేయరు, ఇట్లాగే ఉంటుంది.

శ్రీ డి వీరయ్య చౌదరి:— పేపరు ప్రోసెస్ అంతా అయింది ఫిజికల్ గా ఎవిక్టు చేయాలి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— వారు కోర్టుకుపోయి కబ్జా పెట్టుకున్నారు. కబ్జా పెట్టుకుంటే వారి చేతులలో ఉంటుందని ప్రభుత్వం చెబుతున్నది. వాస్తవం తెలుసుకోండి.

శ్రీ డి. వీరయ్య చౌదరి :— ఎవరైతే అన్యాక్రాంతంగా ఈ భూములను ఆక్రమించుకున్నారో వారిని ఖాళీ చేయించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఇప్పుడు మీ చిత్తశుద్ధి గురించి మేము ప్రశ్నించామా ? దానిని స్వాధీనం చేసుకోమని చెబుతున్నాము.

మిస్టర్ స్పీకర్ :— కోర్టు ఇంటర్ ఫియరెన్సు కూడా ఉంటుంది కదా. ప్రభుత్వం ఏమి చేయాలి. కోర్టునుంచి స్టే రాగానే ఆగాలి కదా ?

శ్రీ పి. వెంకటపతి :— ఒకసారి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న తరువాత మళ్ళీ వాడు కోర్టుకు పోయేవరకు కూర్చుంటే వాడు కోర్టులకు పోతారు. అందుచేత దీనిని విచారించడానికి ఒక కమిటీని వేయండి.

శ్రీ డి. వీరయ్య చౌదరి :— 6–6–1988వ తేదీన గ్రాంటీశీకులు మరియు ఇతర వివాదాస్పదమైన భూములన్నీ జప్తు చేస్తూ సెక్షన్సు 145 మరియు 146 క్రింద ఉత్తర్వులు జారీ చేసారు. పంచనామా జరిపి తరువాత 9–6–1988న భూములన్నిటిని మండల రెవిన్యూ అధికారి కస్టడీలోకి తీసుకొనడానికి ఉత్తర్వులు జారీ

చేయడం జరిగింది. ఎవిక్టు చేయాలి, ఆ స్వాధీనతలో ఉన్నటువంటి వారిని తొలగించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని చెప్పాను. నేను ఉన్నటువంటి వాస్తవాలను చెప్పాను.

శ్రీ పి. వెంకటపతి :—అధ్యక్షా, వంగతోట దగ్గర బావ కాదన్నట్లు ఉంది. కాగితాలమీద భూమి సంగతులు తేలవు. ఫిజికల్‌గా తొలగించేచోట అసలు రంగు బైట పడుతుంది, ఫిజికల్‌గా ఎప్పటికి తొలగిస్తారు ?

శ్రీ డి. వీరయ్యచౌదరి : —నెల రోజులలోగా చేస్తాము.

శ్రీ బి. జాన్ రెడ్డి (కారవాన్):—అధ్యక్షా, పేద రైతులు చిన్న రైతులు ఈ సొసైటీని పెట్టుకున్నారు. ఈ సొసైటీని ఎప్పుడు ప్రారంభించారు? నాకు తెలిసి నంతవరకు 30, 40 సంవత్సరాలనుంచి ఉంది. చెట్లు, గుట్టలు అన్నీ తొలగించి 40 సంవత్సరాలనుంచి చిన్న రైతులు చేసుకొంటున్నారు. ఆ సొసైటీలో మొత్తం ఎంతమంది మెంబర్సు ఉన్నారు? 5 వేల ఎకరాలు ఎవాక్యూలాండు అంటున్నారు. అది నిజం. ఆ ఎవాక్యూలాండులో ఈ సొసైటీ మెంబర్సు ఎన్ని ఎకరాలు స్వాధీనపరచుకున్నారు ? భూస్వాములు ఎన్ని ఎకరాలు స్వాధీనం చేసుకొని అమ్ముకున్నారు ? ఇప్పుడు మిగిలిన భూమి ఎంత ఉంది ? ప్రభుత్వం పేద ప్రజలకు పట్టాలు ఇచ్చే కార్యక్రమం తీసుకున్నది. ఆ భూమిని ఎందుకు పంచలేకపోతున్నారు ? ఈ సొసైటీ సుప్రీం కోర్టుకుపోయి స్వాధీనం చేసుకున్న విషయం వాస్తవమా కాదా ? వారికి అనుకూలంగా జడ్జిమెంటు వచ్చిన విషయం వాస్తవమా కాదా?

శ్రీ డి. వీరయ్యచౌదరి :—ఈ భూములలో సొసైటీవారు 197 ఎకరాల 21 గుంటలను 16-2-1966న రిజిస్టరు చేయబడిన విక్రయపత్రం ద్వారా కొనుగోలు చేసారు.

శ్రీ బి. జాన్ రెడ్డి :—ఎవాక్యూ ల్యాండులో భూస్వాములు ఎంత స్వాధీన పరచుకున్నారు ? మిగిలిన భూమి ఎంత ? పేద ప్రజలకు ఎప్పటిలోగా పంచుతారు ? సుప్రీం కోర్టునుంచి సొసైటీ వారికి జడ్జిమెంటు అనుకూలంగా వచ్చిందా లేదా ? ఇది దొంగ సొసైటీ అని చెబుతున్నారు. 40 సంవత్సరాల నుంచి పేద రైతులు చేసుకొంటున్నారు. మీరు ఆ సొసైటీని ఎందుకు బదలాయింపు చేస్తున్నారు ? పంచేది ఉంటె పంచండి. ఒక ప్రక్క కొలుసుకోమని చెబుతారు అత్తకు, ఇంకొక ప్రక్క దొంగతనం చేయమని కోడలితో చెబుతారు. ప్రభుత్వానికి ఇదెక్కడి న్యాయం ?

శ్రీ డి. వీరయ్యచౌదరి :—1407 ఎకరాలలో 608 ఎకరాలు ఇదివరకే ముగ్గురి పేర ఇవ్వడం జరిగిందని చెప్పాను. దానిలో 197 ఎకరాలు సొసైటీవారు ఇదివరకు రిజిస్టరు డాక్యుమెంటుద్వారా కొనుగోలు చేసుకున్నారు. మిగిలినటువంటి భూమిని అన్యాయంగా వారు ఆక్రమించుకున్నారు కనుక ప్రభుత్వం ఇదివరకే ఉత్తర్వులు చేసింది. వారిని ఎవిక్టు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది. నెల రోజులలో ఖాళీ చేయిస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. వెంకటపతి :—ఆ ముగ్గురు ఖాళీ చేసే వారిలో ఉన్నారా?

శ్రీ డి. వీరయ్యచౌదరి :— దానికి మనకు సంబంధం లేదు. ఇదివరకే ముగ్గురి పేరే ఇవ్వడం జరిగినది. వారి దగ్గరనుంచి పేరు కొనుగోలు చేసుకున్నారు. రిజిస్టర్డు డాక్యుమెంటు కూడా ఉంది,

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :- భూ సమస్య చాలా టిపికల్ అయినది. ఇనాం ఎబాలిషన్ యాక్టు క్రింద కొన్ని వేల ఎకరాలు, ఎవాక్యూ ప్రాపర్టీ క్రింద కొంత భూమి కలిసి మొత్తం 3600 ఎకరాలను పేద రైతులకు దక్కకుండా బినామీ పేర్లతో కో-ఆపరేటివ్ సొసైటీ పెట్టుకొని దురాక్రమణ చేసి గత 30 సంవత్సరాలనుంచి వదలడం లేదు. కాలికి పెడితే మెడకు, మెడకు పెడితే కాలికి పెట్టి కోర్టులకు పోయి వ్యవహారం చేస్తున్నారు. పూర్వపు ప్రభుత్వాలు విఫలం చెందాయి. ఈ ప్రభుత్వం న్యాయం చేసుకొని కఠినమైన చర్యలు తీసుకొని ఆ భూమిని స్వాధీనం చేసుకొని సామాన్య సన్నకారు, చిన్నకారు రైతులకు, భూమిలేని పేదలకు పంచే చర్య తీసుకుంటే వారం రోజులలో పరిష్కారం అవుతుంది. ఆ చర్య చేయకుండా ఉండడానికి కారణం ఏమిటి? మొత్తం భూమిని ఎవాక్యూ ప్రాపర్టీ అని ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. ఎవాక్యూ ప్రాపర్టీ అయితే పాకిస్తాన్ నుంచి వచ్చిన ఎవాక్యూల చేతులలో ఉందా? నాయకత్వం పెట్టి ఇక్కడ భూస్వాములే ఉన్నారు. 8-50 గం. ఉదయం

Mr. Speaker :— Law permits........ ..

Sri Ch. Rajeswara Rao :—No. Law does not permit. అది సీలింగ్ చట్టానికి వ్యతిరేకం—You can enquire into the matter. తుర్ణంగా ఎంక్వయిరీ చేయించాలి. సీనియర్ ఆఫీసర్‌ను వేసి ఎంక్వయిరీ చేయించి. పది రోజుల్లో సమస్య పరిష్కారం చేస్తారా?

మిస్టర్ స్పీకర్ :—చేస్తామని చెప్పారు.

శ్రీ ఎన్.టి. రామారావు :— గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఈ ముగ్గురికి ఇవ్వడం జరిగింది-రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేదు;

The Custodian has given posession as per record........

(Interruption)

Mr. Speaker :—The Government has givea assurance. They are going to take action within one month.

(అంతరాయం)

నెల రోజుల్లో పరిష్కారం చేస్తామని చెప్పినా సంతృప్తి చెందకపోతే ఎలా? ఒక నెల రోజుల్లో పరిష్కారం చేయడానికి పూనుకుంటామని చెప్పారు.

(Interruption)

Sri N.T. Rama Rao :—The Commissioner of Land Revenue is the competent authority. I will see that the enquiry is completed within 10 days. Within 10 days I will place before you, Sir.

Mr. Speaker :—Question Nos. 142 (*10446) and 143 (*10070 are postponed at the request of the Members.

## మహబూబ్‌నగర్ జిల్లా ఆర్.టి.సి. లో ఎస్.సి. లకు కేటాయించిన ఖాళీలను భర్తీ చేయుట

144—

*10517—శ్రీ మహమ్మద్ జానీ (గుంటూరు-I), శ్రీమతి ఎం. ఇందిర (షాద్‌నగర్) :— రవాణా శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) మహబూబ్ నగర్ జిల్లాలో ఆర్.టి.సి.లో ఎస్.సి.లకు కేటాయించిన సుమారు 100 డ్రైవర్ల పదవులు ఖాళీగా ఉన్న విషయం వాస్తవమేనా;

(ఆ) ఆ ఖాళీలను ఎప్పటికి భర్తీ చేయు అవకాశము గలదు?

రవాణా శాఖ మంత్రి (టి. సుబ్బారావు) :—

(అ) మహబూబ్‌నగర్ డివిజన్‌లో షెడ్యూలు కులాల కోసం రిజర్వు చేసిన 97 భారీ వాహన డ్రైవర్ల పదవులు ఖాళీగా వున్నాయి.

(ఆ) గ్రేడు II డ్రైవర్ల పదవులకు నిర్దేశించిన రిక్రూట్‌మెంట్ రెగ్యులేషన్లు, షరతులను సడలిస్తూ, షెడ్యూలు కులాల అభ్యర్థుల కోసం లిమిటెడ్ రిక్రూట్‌మెంటు నిర్వహించడం ద్వారా షెడ్యూలు కులాల అభ్యర్థులకు రిజర్వు చేసిన గ్రేడు II డ్రైవర్ల పదవులను భర్తీ చేయాలని సంస్థ ప్రతిపాదించడం జరిగింది.

శ్రీ మహమ్మద్ జానీ :— ఎస్. సి. లకు సంబంధించిన శాసన సభా కమిటీ ఆర్టీసీలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పరిశీలించినప్పుడు రాష్ట్రంలో ఎస్. సి. లకు ఇవ్వవలసిన డ్రయివర్ పోస్టులు 900 ఖాళీగా ఉన్నాయని తెలిసింది. రెండు సంవత్సరాల క్రితం ఇది రెవ్యూ చేయబడిన విషయం. ఆర్టీసీ అధికారులు ఎస్.సి. అభ్యర్థులకు స్పెషల్ ట్రెయినింగ్ ఇప్పించి, హెయ్యర్ డివిజన్ లైసెన్సు ఉన్న వారిని తీసుకొని, వారికి హెవీ డ్రయివింగ్ శిక్షణ ఇచ్చి, ఆ పోస్టులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చి ఉన్నారు. ఇది శాసన సభ కమిటీ ఫయిండింగ్. ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్టీసీలో ఎస్.సి. లకు సంబంధించిన పోస్టులు ఖాళీగా ఎన్నో ఉన్నాయి. ఆంధ్ర రాష్ట్రం మొత్తంలో ఆర్టీసీలో ఎస్.సి. లకు సంబంధించిన డ్రయివర్ పోస్టులు ఎన్నో ఖాళీలు ఉన్నాయి. అవి ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? నాలుగు సంవత్సరాల నుంచి పూర్తి చేయకపోడానికి కారణం ఏమిటి?

శ్రీ టి. సుబ్బారావు :— ఎస్. సి. ఖాళీలు 1899 ఉన్నాయి. ప్రభుత్వ పరంగా సహాయం చేయడానికి కొన్ని నిబంధనలు కూడా సడలించడం జరిగింది. వారి అప్లికేషన్సు రాకపోవడం మూలాన అవి అలాగే ఉన్నాయి. లైట్

వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నవారికి భారీ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వడం కోసం వారికి ట్రైనింగ్ ఇవ్వడానికి చర్యలు తీసుకోవడం జరిగింది. సంవత్సరంలోగా తప్పకుండా ఖాళీలు భర్తీ చేస్తాము.

శ్రీ మహమ్మద్ జానీ :— ఉన్న పోస్టులు ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? సడలించిన నిబంధనలు ఏమిటి?—ఎలా సడలించారు?

శ్రీ టి. సుబ్బారావు :—వారికి సంవత్సరమన్నా శిక్షణ ఇస్తేగానీ వేయడానికి వీలులేదు.

శ్రీ మహమ్మద్ జానీ :—సడలించిన నిబంధనలు ఏమిటి?

శ్రీ టి. సుబ్బారావు :—ఉద్యోగార్హతలు సరిపడే దరఖాస్తులు రాకపోవడంవల్ల నియామకాలు జరగలేదు. తొంభయ్‌కి నలభయ్యే వచ్చాయి. మీరు పంపించండి తప్పకుండా తీసుకుంటాము. దరఖాస్తులు రాలేదు.

శ్రీ ఎమ్. బాగారెడ్డి (జహీరాబాద్) :—వారు చెప్పింది ఆశ్చర్యకరంగా ఉంది. ఎస్.సి.లు వందలాది మంది నిరుద్యోగులుగా ఉన్న విషయం అందరికి తెలుసు—హెవీ డ్రైవింగ్ లైసెన్సు ఉండి కూడా. అభ్యర్థులు దొరకలేదు అనడం ఆశ్చర్యంగా ఉంది. సిటీ ఇస్తే వస్తారు.

శ్రీ టి. సుబ్బారావు :—ఎంప్లాయిమెంట్ నుంచే కాకుండా పేపర్సులో కూడా వేయడం జరిగింది. బాగారెడ్డిగారు ఎవరినైనా పంపితే తీసుకోడానికి సిద్ధంగా ఉన్నాము.

శ్రీమతి ఎమ్. ఇందిర :— మహబూబ్‌నగర్ జిల్లాలో 97 ఖాళీలు ఉన్నాయని చెప్పడం జరిగింది. అభ్యర్థులు ఇంటర్వ్యూకు రావడం లేదని చెపుతున్నారు. అది సత్యమైన విషయం కాదు. ఇంటర్వ్యూకు వెళ్ళిన అభ్యర్థులకు ఆర్టీసీ విధించిన నియమ నిబంధనలు ఉన్నా కూడా ఆ అభ్యర్థులను సెలక్టు చేసుకోవడం లేదు. బ్యాక్‌లాగ్ పెరుగుతూ పోతున్నది. నియమ నిబంధనలు సడలించడానికి ప్రయత్నం చేస్తారా? జిల్లాలలో ఎస్.సి. లకు ఐ.టి.ఐ.లో ఒక ప్రత్యేకమైన ట్రైనింగ్ పెట్టి ఉద్యోగాలు కల్పించడం జరిగింది. అదేవిధంగా ఇప్పుడు జిల్లాలలో ఉన్న డి.ఆర్.డి.ఏ. ఎస్.సి. కార్పొరేషన్ ద్వారా స్టయిఫండ్ ఇప్పించి ప్రత్యేకమైన ఒక ట్రైనింగ్ స్కీము ఈ అభ్యర్థులకు ఏర్పాటు చేసి ఆ ఆ పోస్టులు భర్తీ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా?

శ్రీ టి. సుబ్బారావు :—ఎస్. సి. లకు ట్రైనింగ్ ఇచ్చేదాంట్లో రిలాక్సేషన్స్ ఇచ్చాము హైట్ అయిదడుగుల మూడంగుళాలు ఉన్నా తీసుకోవచ్చని చెప్పాము. పది సంవత్సరాలు వయస్సులో రిలాక్సేషన్ ఇచ్చాము. అయినా రాకపోవడం జరుగుతున్నది. భారీ వెహికిల్ డ్రైవింగ్ లైసెన్స లేకపోతే—అతను సరిగ్గా డ్రైవింగ్ చేయలేకపోతే వెళ్ళే పాసింజర్సు అధోగతి పాలవుతారు. అందుకని ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది. సభ్యులు చెప్పిన విషయంలో—ఎస్.సి. కార్పొరేషన్‌కు స్టయిఫండ్ కొరకు వ్రాయడం జరిగింది. ట్రైనింగ్ ఇచ్చి తప్పకుండా పూర్తి చేస్తామని మనవి చేస్తున్నాను

శ్రీ టి. భద్రయ్య (పాలకొండ) :— మంత్రిగారు సమాధానం చెబుతూ 1399 డ్రైవర్ పోస్టులు యస్.సి.వి బాక్ లాగ్ ఉన్నాయని 995 డ్రైవరు పోస్టులు యస్.టి.లవి బాక్ లాగ్ ఉన్నాయని చెప్పారు మూడు సంవత్సరాలుగా అవి భర్తీ చేయకుండా ఉంటే ఆటోమాటిక్ గా ఆ పోస్టులు జనరల్ కేడరుతో ఫిలప్ చేసేందుకు వీలుగా కన్వర్టు అయిపోతాయి. నేను నాలుగు సంవత్సరాలుగా యస్.సి. వెల్ ఫేర్ డిపార్టుమెంటు వారితోను, ఆర్.టి.సి. వారితోను చర్చించడం జరిగింది. ఎడ్యుకేషనల్ క్వాలిఫికేషను కొంత తగ్గించి యస్.సీస్ కు, యస్.టీస్.కు ఆ పోస్టులతో భర్తీ చేస్తారా? ఆ విధంగా భర్తీ చేస్తామని మంత్రిగారు హామీ యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ టి. సుబ్బారావు :— యస్.సీ.లకు స్పెషల్ గా ట్రైనింగు యివ్వడం జరుగుతున్నది. యస్.సి. కార్పొరేషను వారు ట్రైనింగు యిస్తున్నారు. వారు కేండిడేట్స్ను పంపితే భర్తీ చేయడానికి సిద్ధముగా ఉన్నాము.

శ్రీ పి. రామయ్య (నిడుమోలు) :— యస్.సీ.ల రిజర్వేషను విషయంలో చాలా కిరుకిరులు ఉన్నాయి. రిక్రూట్ మెంటు విషయంలో పెట్టినటువంటి నిబంధనలు వారికి అనుకూలంగా లేనందువలన ఆయా ఉద్యోగాలలో ఆర్.టి.సి. భర్తీ చేయకుండా ఉంటున్నారు నిబంధన ప్రకారం ప్రతి డ్రైవరు హెవీ వెహికల్ లైసెన్సు పొంది ఉండాలనే నిబంధన పెట్టారు. ఆ నిబంధనను మీరు సడలించకపోతే ఎన్ని ఏండ్లు అయినా యస్.సి. అభ్యర్థులు దొరకరు మీకు. ఆ నింబంధనను సడలించాలని కోరుతున్నాను.

శ్రీ టి సుబ్బారావు :— సడలించడం జరిగింది చాలావరకు.

శ్రీ పి. రామయ్య.— ఎన్ని అప్లికేషన్సు వస్తే ఎన్ని పరిష్కరించారు.

శ్రీ యన్.టి. రామారావు :— గన్నవరంలో ట్రైనింగు యిస్తున్నారు, అక్కడ సరంసదుపాయాలు యివ్వడం జరిగింది. అక్కడ ఎంతమందికి ట్రైనింగు కావాలంటే అంతమందికి ట్రైనింగు యిస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. రామయ్య :— ట్రైనింగు పెట్టినారు. లైసెన్సు యిస్తారా? హెవీ డ్రైవింగు లైసెన్సు యిస్తారా? హెవీ వెహికల్ డ్రైవింగు లైసెన్సును సమానమైన లైసెన్సుగా ట్రీట్ చేస్తారా?

శ్రీ యన్. టి. రామారావు :— తప్పకుండా హెవీ వెహికల్ డ్రైవింగు లైసెన్సు ఉండాలండి. లేకపోతే ఎట్లాగ? ట్రాఫిక్ బాగా ఉంటుంది. రద్దీలలో డ్రైవింగు చేయవలసి ఉంటుంది. తప్పకుండా హెవీ వెహికల్ డ్రైవింగు లైసెన్సు ఉండాలి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి (గద్వాల్) :— ముఖ్యమంత్రిగారు వెలిబుచ్చిన అభిప్రాయంతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. హెవీవెహికల్ లైసెన్సు లేకపోతే నడపడం కష్టం కనుక వారిని తీసుకోలేము. యిబ్బందికరమైన సమస్య ఏమిటంటే యస్. సీలు చదువుకునే అవకాశాలు చాలా తక్కువ. కాబట్టి లైసెన్సు లేకుండా

వారిని రిక్రూట్ చేసుకోండి. వారిని తీసుకునిపోయి ప్రత్యేకమైన ట్రైనింగు ఒక ఆరు నెలలుయివ్వండి. తరువాత వారికి లైసెన్సులుయివ్వండి. హెవీ లైసెన్సులు వారు తెచ్చుకోవడంలో చాలా ఇతి బాధలు పడుతున్నారు. అది యస్. సి.ల పరిధిలో ఉన్నట్లు కన్పించదు. ప్రభుత్వమే దీని విషయంలో బాధ్యత తీసుకోవాలి. లేకపోతే పోస్టులు భర్తీ కావు. ప్రభుత్వము తొందరలో దీని గురించి ప్రత్యేకమైన చర్యలు తీసుకుని ఆ పోస్టులు తొందరగా పూర్తిచేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. సుబ్బారావు :— యస్. సిల, యస్. టి.ల విషయంలో ఏదో విధంగా వారికి సాయము చేయాలనే ఉద్దేశ్యముతోనే ఎడ్యుకేషనల్ క్వాలిఫికేషను సడలించడం జరిగింది. యస్. టి.లకు స్పెషల్‌గా ట్రైనింగు యివ్వడం జరుగుతున్నది. ప్రభుత్వము మంచి ఉద్దేశ్యముతో ఉంది కాబట్టి వారికి సహాయము చేయాలనే ఉద్దేశ్యముతో ఉంది కాబట్టి వారికి ట్రైనింగు యివ్వడం జరిగింది. తప్పకుండా భర్తీచేస్తామని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :— ట్రైనింగు పీరియడు ఒకటిన్నర సంవత్సరాలు. That is compulsory. You cannot issue licences again the rules. The Drivers are dealing with the passengers and the traffic. They must be given necessary training. మీరు ఆరు మాసాలు ట్రైనింగు అని ఏదైతే చెబుతున్నారో దానితో సరిపోదు. వారికి ఫుల్ ట్రైనింగు కావాలి.

Sri D. K. Samarasimha Reddy :— We do not want that the passengers are Jeopardised.

Mr. Speaker :– The Hon. Chief Minister said that there is a Training Centre at Gannavaram and the training will be provided at the cost of the R.T.C. and they need not pay any thing and they will also be paid stipend.

Sri D. K. Samarasimha Reddy :— Heavy vehicle liecnce to S.Cs are very difficult. హెవీ వెహికల్ లైసెన్సు కావాలంటే వారు 2000 రూపాయలు ఖర్చు పెట్టాలి. ఎంత కష్టమో ఆలోచించండి.

(Interruption)

Mr. Speaker :– Hon. Minister has already said to send the names of the persons. He will consider.

(Interruption)

The Government will enquire into all the matters referred.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి (కర్నూలు) :— పెద్ద రాకెట్ ఉంది లైసెన్సులు యివ్వడంలో—

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:—యస్ సీ బోయీస్ చాలామంది ఉద్యోగాలు లేకుండా ఉన్నారు. వారికి మీరు ట్రైనింగు యిప్పించి లైసెన్సులు యిప్పించండి

Mr. Speaker:– That is understood. Sufficient training will be given to the persons.

( Interruption )

శ్రీ మహమ్మద్ జానీ:— వారికి ఉద్యోగాలు యిప్పించి ట్రైనింగు ఎంత కాలము కావాలో అంత కాలము ట్రైనింగు యిప్పించండి.

Mr. Speaker:– That will be done.

శ్రీ యస్. విజయరామరాజు (నాగూరు):— యస్. సీ.ల, యస్. టీ.ల బాక్‌లాగ్ చూసినట్లయితే వారి పట్ల ప్రభుత్వానికి ఇంటరెస్ట్ ఎంతఉందో మనకు అర్థమవుతూంది.

Mr. Speaker:– You put a supplementary. No comments.

( Interruption )

శ్రీ యస్. విజయరామరాజు:—యస్.సీ.ల, యస్.టీ.ల రిక్రూట్‌మెంట్ విషయంలో డిస్ట్రిక్ట్ వైజు రిక్రూట్‌మెంటు తీసుకుని డి.యం.ల ద్వారా చేయిస్తే బాగుంటుంది. డిస్ట్రిక్ట్ వైజు ఒక యూనిట్‌గా తీసుకోండి. అట్లాగు తీసుకున్నట్లయితే తొందరగా భర్తీ చేయగలుగుతారు?

శ్రీ టి. సుబ్బారావు:—రాజుగారు ప్రభుత్వానికి యస్.సీ.ల పట్ల, యస్.టీ.ల పట్ల అభిమానం లేదని చెబుతున్నారు, యస్.సీ.లతోను, యస్.టీలతోను పోష్టులు భర్తీ చేయాలనే ఉద్దేశ్యంతోనే వారికి ట్రైనింగు యిప్పించి వారిగురించి డబ్బు ఖర్చుపెడుతున్నామని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను

శ్రీ కె. ప్రభాకరరావు (అమలాపురం) :— మినిమమ్ ఎడ్యుకేషనల్ క్వాలిఫికేషను యస్.సీ.లకు యస్.టీ.లకు పెట్టారు. ట్రాక్టరు డ్రైవర్సు యస్.సీ.లలో అనేకమంది ఉన్నారు. కానివారు ఎడ్యుకేషనల్ క్వాలిఫికేషను దగ్గర లేక యిబ్బంది పడుతున్నారు. ఎడ్యుకేషనల్ క్వాలిఫికేషను రిలాక్సేషన్ యిస్తే బాగుంటుంది. ఎత్తు కూడా రిలాక్సేషను ఇవ్వండి.

శ్రీ టి. సుబ్బారావు:— మినిమమ్ క్వాలిఫికేషను వారికి లేదు. వ్రాత వ్రాయలేకపోయినా వారికి ఉద్యోగం యివ్వడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఎత్తు కూడా ఒక అంగుళం తగ్గించాము పూర్తిగా ఎత్తు తగ్గించమంటే ఎట్లాగు?

Mr. Speaker:– The Question No. 145 & 9110 is postponed at the request of the Member.

## శిక్షణ పొందిన ఆరోగ్య కార్యకర్తల రిక్రూట్‌మెంట్‌పై నిషేధము విధించుట

146—

* 10077-(ఓ) సర్వశ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు, మహమ్మద్ రజబలి (సుజాతనగర్), డి. చినమల్లయ్య, (ఇందుర్తి) సి. విఠల్ రెడ్డి, (నర్సాపూర్) జి. మల్లేష్ (ఆసిఫాబాద్) :—ఆరోగ్య, వైద్య శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) హైదరాబాదు, కర్నూలు, గుంటూరు మరియు విశాఖపట్టణంలో 240 మంది (పురుషులు) కి బహు ప్రయోజక ఆరోగ్య కార్యకర్తలుగా శిక్షణ ఇచ్చిన విషయం, వారికి ఉత్తీర్ణత ధృవపత్రాలనిచ్చిన విషయం వాస్తవమేనా ;

(ఆ) అట్టి బహుప్రయోజక ఆరోగ్య కార్యకర్తలను రిక్రూట్ మెంట్ చేయుటకు ప్రభుత్వం జి. ఓ. ను జారీచేసిన విషయం కూడా వాస్తవమేనా ;

(ఇ) రిక్రూట్ మెంట్ పై నిషేధాన్ని విధించుతూ రాష్ట్ర ప్రభుత్వం మరొక జి. ఓ. ను జారీ చేసిన విషయం కూడా వాస్తవమేనా ;

(ఈ) ఐనచో, 240 మంది శిక్షణ పొందిన ఆరోగ్య కార్యకర్తల రిక్రూట్ మెంట్ ప్రస్తుత పరిస్థితి ఏమి ?

ఆరోగ్య, వైద్య శాఖామాత్యులు ( డాక్టరు పి. సుబ్బయ్య ) :—

(అ) ప్రవేశానికి లభ్యంగా ఉన్న 240 సీట్లలో 1985-87 లో 218 మంది అభ్యర్థులను మాత్రమే చేర్చుకోవడం జరిగింది. 19-8-1985 నుండి జరిగిన $1\frac{1}{2}$ సంవత్సరాల శిక్షణ కోర్సును 29-2-1987 వరకు 217 మంది పూర్తి చేశారు. ఆ వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

| సీట్ల కెపాసిటీ | చేర్చుకొన్న వారి సంఖ్య | ఉత్తీర్ణులయిన అభ్యర్థుల సంఖ్య |
|---|---|---|
| 1. హైదరాబాదు - 60 | 52 | 52 |
| 2. కర్నూలు 60 | 54 | 54 |
| 3. గుంటూరు -60 | 53 | 52 |
| 4. విశాఖపట్నం - 60 | 59 | 59 |
| 240 | 218 | 217 |

పై 217 మంది అభ్యర్థులకు పాస్ సర్టిఫికేట్లను జారీ చేయడం జరిగింది.

(ఆ) అవునండీ.

(ఇ) అవునండీ. అన్ని పదవుల నియామకంపై నిషేధాన్ని విధిస్తూ ప్రభుత్వం 14-3-1987 తేదీగల ప్రధాన పరిపాలన శాఖ మెమో నెం. 360/సర్వీసులు-ఎ/87-2 లో ఉత్తర్వులు జారీ చేసింది. పై పదవుల నియామకంపై విధించిన నిషేధాన్ని ప్రభుత్వం ఆ దరిమిలా 8-9-1988 తేదీ గల మెమో నెం. 1582/సర్వీసులు-ఎ/ 88-2లో ఎత్తివేసింది.

(ఈ) బహుళార్థ కార్యకర్తల (పురుషులు) (మల్టిపర్పస్ హెల్త్ అసిస్టెంట్సు) నియామకాల కోసం అభ్యర్థులను ఎంపిక చేసే పనిని, ప్రభుత్వం ఆక్సిలరీ నర్సుల, మంత్రసానులు, ఫార్మసిస్టులు, ఆటెండర్లు మొదలయిన వారి

ఎంపిక కోసం ఇదివరలో నియమించిన సంఘానికి అప్పగించింది. ఈ సంఘ ఈ క్రింది సభ్యులతో 3-10-1988 తేదీగల ఆరోగ్య (హెచ్ 2) శాఖ ఆర్. ట నెం. 1888 జీ. ఓ ల లో ఏర్పాటయింది. వారెవరంటే :—

| | | |
|---|---|---|
| 1. | సంబంధిత జిల్లా, జిల్లా వైద్య,ఆరోగ్య అధికారి .. .. | సభ్యుడు/కన్వీనరు |
| 2. | సంబంధిత జిల్లా, జిల్లా పరిషత్ చైర్మన్లు .. .. | సభ్యుడు |
| 3. | ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ శాఖ ప్రభుత్వ అదనపు కార్యదర్శి/ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి/ ప్రభుత్వ ఉప కార్యదర్శి/ ఆంధ్ర ప్రదేశ్ వైద్య విధాన పరిషత్ కమీషనరు/ కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టరు/వ్యాధి నిరోధక సంస్థ డైరెక్టరు/ ఆరోగ్య శాఖ డైరెక్టరు. .. .. | సభ్యుడు |
| 4. | సంబధిత జిల్లా సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ, ప్రాజెక్టు అధికారి. .. .. | సభ్యుడు |

బడ్జెటు సమావేశాలు పూర్తి అయిన తరువాత అభ్యర్థుల ఎంపికను చేపట్టడ జరుగుతుంది.

-10 గం. శ్రీ సిహెచ్ విఠల్ రెడ్డి :—రాష్ట్రి ఆరోగ్య శాఖ ఇన్‌స్టిట్యూషన్స్‌లో బహు ప్రయోజక ఆరోగ్య కార్యకర్తల పోస్టులు ఎన్ని ఖాళీలున్నాయి 217 మంది శిక్షణ పొంది రెండు సంవత్సరాలవుతున్నది. ఇంచుమించుగ వారందరకు కూడా శిక్షణ పూర్తయినట్లుగా సర్టిఫికెట్స్ కూడా ఇచ్చార మరల ఇపుడు సెలెక్ట్ చేయడానికి కమిటీని వేశారు. ఈ కమిటీ ఎపుడ సమావేశమవుతుంది? ఖాళీలను ఎపుడు భర్తీ చేస్తారు? ఈ కమిటీని వేశారంటే కాలయాపన చేయడానికే ఉపయోగపడుతుంది. సర్టిఫికెట్స్ ఇచ్చిన ప్రకార 8 రోజులలో వున్న ఖాళీలను భర్తీ చేస్తారా? ఆ మేరకు మంత్రిగారు ఆదే లిస్తారా?

డాక్టరు పి. సుబ్బయ్య :—రాష్ట్రిము మొత్తము మీద మల్టిపర్పస్ హె వర్కర్స్ 478 ఖాళీలున్నాయి. ట్రెయినింగ్ పాసయినవారికి 217 మం తప్పకుండా ఉద్యోగము రావడం జరుగుతుంది. దీనికొరకై ఏర్పరచబ కమిటీ సెలెక్షన్ చేస్తుంది. ఈ కమిటీలో అధికారులు మెంబర్లుగా వున్నా

ఇపుడు అసెంబ్లీ సమావేశంలో వీలు కాదు కాబట్టి, ఈ సమావేశాలు పూర్తి అయిన వెంటనే రిక్రూట్ మెంట్ పూర్తి చేస్తాము.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :—ఈ శాసన సభ సమావేశాలు అయిన తరువాతనా? వాళ్ళకు సర్టిఫికెట్స్ ఇచ్చారు. మరల సెలెక్షన్ చేయడానికి కమిటీని వేయడం కాలయాపన చేయడానికి తప్ప మరొకదానికి కాదు. సర్టిఫికెట్, ఇచ్చినప్పుడు మరల సెలెక్షన్ చేయడానికి కమిటీ ఎందుకు?

డాక్టర్ పి. సుబ్బయ్య :—కమిటీని వేయడం జరిగింది. మెడికల్, నాన్ మెడికల్, పెరామెడికల్ ఉద్యోగాలకు సంబంధించింది ఈ కమిటీ. కొన్ని నారమ్స్ ఫిక్స్ చేయడం, సక్రమంగా సెలెక్షన్ జరగడానికి, అవకతవకలు జరుగకుండా వుండడానికిగాను కమిటీని వేయడం జరిగింది.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :—మేము కమిటీని గురించి ఈ ప్రశ్న వేయలేదు. బహుళ ప్రయోజనక ఆరోగ్య కార్యకర్తల నియామకం గురించి ఈ ప్రశ్నను వేశాము. వారు శిక్షణ పొందారు. సర్టిఫికెట్స్ కూడా తీసుకున్నారు. ఇపుడు ఖాళీలు కూడా వున్నాయి. దానికి దీనికి ముడిపెట్టడం అవసరం లేదు. దయచేసి 8—10 రోజుల్లో ఆ ఖాళీలను భర్తీ చేయడానికి స్పష్టమైన ఆదేశాలిస్తారా?

డాక్టర్ పి. సుబ్బయ్య :—అసెంబ్లీ సమావేశాలు పూర్తి అయిన నెలలోపల భర్తీ చేస్తామని మనవి చేస్తున్నాను.

## డి. ఐ. టి. ఇ. టి. లకు భారత ప్రభుత్వంచే విడుదల చేసిన నిధులు

147—

*10741-శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి (కోవూరు) :— విద్యాశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) జాతీయ విద్యా పరిశోధన మరియు శిక్షణ పరిషత్తు (ఎన్.సి.ఇ.ఆర్.టి) క్రింద ఉపాధ్యాయులకు ఉద్యోగ కాల శిక్షణను పటిష్టవంతము చేయు దృష్ట్యా ఉపాధ్యాయుల విద్యాశిక్షణ జిల్లా సంస్థలకు భారత ప్రభుత్వం ఏ మేరకు నిధులను విడుదల చేసింది;

(ఆ) రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులను పూర్తిగా వినియోగించిందా ;

(ఇ) లేనిచో, అందుకు గల కారణము లేవి ;

(ఈ) ఆంధ్ర ప్రదేశ రాష్ట్ర ప్రభుత్వం ఈ నిధులను ఏదేని యితర కార్యాలకు మళ్ళించారా?

విద్యాశాఖ మంత్రి (శ్రీమతి వై. సీతాదేవి) :— (అ) తొమ్మిది జిల్లా విద్యా, శిక్షణ సంస్థల, సివిల్ పనులు, పరికరాల కొనుగోలు కోసం 1987-88 సంవత్సరానికి మంజూరు చేసిన రూ. 267.76 లక్షల మొదటి వాయిదా మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం 1988, ఫిబ్రవరి/మార్చిలో విడుదల చేసింది. అవృత్త వ్యయం

క్రింద తాత్కాలిక తొలి కేంద్ర సహాయంగా రు. 27.00 లక్షల మరికొంత మొత్తాన్ని కూడా 1988 మే నెలలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఎనిమిది కొత్త జిల్లా విద్యా, శిక్షణ సంస్థలకోసం సివిలు పనులకు 198.25 లక్షలు, పరికరాల కొనుగోలుకు రూ 56.60 లక్షలు మొదటి వాయిదాగా, 9-2-89 తేదీ లేఖ ద్వారా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఏటిని 1988–89, 1989–90 సంవత్సరాలలో చేపట్టడం జరుగుతున్నది.

(ఆ), (ఇ) తొమ్మిది జిల్లా విద్యా, శిక్షణ సంస్థల భవన నిర్మాణం సివిలు పనుల కోసం మంజూరు చేసిన రూ. 202.71 లక్షల మొత్తాన్ని హైదరాబాద్‌లోని పంచాయితీరాజ్ భవనాల చీఫ్ ఇంజనీరు, ఆంధ్ర ప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ ఆధీనంలో ఉంచడం జరిగింది. సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికార్లందరకి పరికరాల కొనుగోలు కోసం, రూ. 65.05 లక్షలు విడుదల చేయడమయింది. ఎనిమిది జిల్లా విద్యాశిక్షణ సంస్థలకు మంజూరు చేసిన పైకం వినియోగం గురించి విడిగా ఉత్తరువులు జారీ చేయడం జరుగుతున్నది.

(ఈ) లేదండి ?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—(అ) ప్రశ్నలో రాష్ట్ర ప్రభుత్వము నిధులను పూర్తిగా వినియోగించిందా ? అని అంటే, దానికి సమాధానమిస్తూ, 9 జిల్లా విద్యా శిక్షణా సంస్థలకు మంజూరు చేసిన పైకము వినియోగం గురించి విడిగా ఉత్తరువులు జారీ చేయడం జరుగుచున్నదని అన్నారు. అంటే ఒక నెల క్రిందట కేంద్ర ప్రభుత్వము ఇచ్చిన డబ్బును యూజ్ ఎట్లా చేయాలనేది ఇపుడు ఉత్తరువులు జారీ చేయబోతున్నారనేది మంత్రి గారి సమాధానము – అంటే ఒక రూపాయి కూడా యూజ్ చేయలేదని స్పష్టమవుతున్నది. ఇది యదార్థమేనా ? పైగా సి. ఇ. పంచాయతీ రాజ్‌కును, ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌కు డబ్బు విడుదల చేశామని అన్నారు. ఎపుడు విడుదల చేశారు ? నా ప్రశ్న అడ్మిట్ అయి, డిపార్టుమెంటుకు పోయిన తరువాత విడుదల చేసినట్లు కాగితం పంపారు. ఇది నిజమేనా? అయితే ఆ డబ్బు ఎక్కడుంది? ట్రెజరీలో వుందా? ట్రెజరీలోవుంటే స్టేట్ గవర్నమెంటు వేరేచోట్లకు డైవర్టు చేసినట్లులెక్క అన్నమాట. ఎంత ఖర్చు అయింది? ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌కు, ఈ డబ్బుతో ఏమి సంబంధము? అసలు విద్యాశాఖకు సంబంధించిన విద్యా సంస్థలకు భవనాల నిర్మాణానికి ఎ. పి. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌కు ఏమి సంబంధము? అందులో ఇప్పటికీ రెంటెడ్ బిల్డింగులోనైనా సంవత్సరం, నెల క్రిందట కేంద్ర ప్రభుత్వము నిధులు ఇస్తే, రెంటెడ్ బిల్డింగ్సులో ఇన్‌స్టిట్యూషన్స్‌ను ఎందుకు స్టార్టు చేయలేదు? డి.ఇ.ఓ.లకు 65 లక్షలు ఇచ్చామని అన్నారు. ఇందులో ఒక రూపాయి కూడా ఖర్చు అయిందా ? ఈ డబ్బు ఎక్కడుంది ? ఏమి చేశారు? ట్రెజరీలో వుందా? ఎవరి ఖాతాలో వుంది ? నేషనల్ బ్యాంకులలో వుందా ? ఏమి చేశారు ? కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వలేదని ఈ రాష్ట్ర ప్రభుత్వము ఘోషించింది. ఈ ప్రభుత్వము ఆ డబ్బును ఒక సంవత్సరం నెల నుండి ఒక రూపాయి కూడా ఎందుకు ఖర్చు చేయలేదు ?

శ్రీమతి వై. సీతాదేవి :—డి.ఇ.ఓ.ల దగ్గర 65.5 లక్షల రూపాయలు మెటీరియల్ ఎక్విప్‌మెంట్ కొనడానికి వుంచడం జరిగింది. దానికి జిల్లా లెవెల్‌లో ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. కమిటీలో కలెక్టరు చైర్మన్‌గా, వుంటారు. డి.ఇ.ఓ., డిప్యూటీ డైరెక్టరు, ఇంన్‌స్ట్రిక్ట్ మెంబర్లుగా వుంటారు. ప్రిన్సిపల్ టి.టి.ఐ. మెంబర్ కన్వినర్‌గా వుంటారు. ఈ కమిటీ ద్వారానే పరికరాలు కొనుగోలు చేయడం జరుగుతుంది. అందువల్లనే ఆ డబ్బును అక్కడ పెట్టడం జరిగింది. చాలా చోట్ల ఆర్డర్సు ప్లేస్ చేసి వున్నారు. టెండర్స్ ఫైనలైజ్ అయ్యాయి. 31–3–89 నాటికి అవి పూర్తి చేయడం జరుగుతుంది. ఇపుడు పనులు అన్ని జిల్లాలలో వివిధ స్థాయిల్లో వున్నాయి. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్, పంచాయతీరాజ్ చీఫ్ ఇంజనీర్ దగ్గర భవనాల నిర్మాణం కోసం డబ్బు పెట్టడం జరిగింది. పనులు జరుగుచున్నాయని తమద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—నా ప్రశ్నకు జవాబు రాలేదు. The State Government has not utilised even a single paise.

Smt. Y. Sita Devi :—We have not diverted any amount to any department. డైవర్సిఫికేషన్ జరగదు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆడిటర్స్‌ద్వారా ఆడిటింగ్ కూడా జరుగుచున్నదని మనవి చేస్తున్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—ఫండ్సును రిలీజ్ చేసినంత మాత్రాన వాటిని యూజ్ చేసినట్టు కాదు. ఈ ఎడ్యుకేషన్ డిపార్టుమెంటుకు పోయే దాకా...అసలు రిలీజ్ చేసినట్లుగా ఆర్డర్సు బయటకు పోలేదు. ఈ ప్రశ్న పోయిన తరువాత ఫండ్సు రిలీజ్ చేసినట్లుగా ఒక ఆర్డరు పంపినారు. అయితే ఒక రూపాయి కూడా యూజ్ చేయలేదు. వాస్తవం కాదా చెప్పమనండి. డి.ఇ.ఓ.ల దగ్గర ఇప్పటికి 65 లక్షల రూపాయలు మూలుగుతూ వుంది. సి. ఇ. పంచాయతీరాజ్ దగ్గర డబ్బు వుంది, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ దగ్గర డబ్బువుంది. ఈ డబ్బునంతా కూడా కనీసం ఇటీవలదాకా రాష్ట్ర ప్రభుత్వము ఒక ఉత్తరువు కూడా రిలీజ్ చేయకుండా ఇపుడు వాళ్ల నెత్తిన వేసి, వాళ్లను బలిపశువులుగా చేయడానికి కాగితం మాత్రం వాళ్ల నెత్తిన పారేశారు. కాదంటారా? ఆ డి. ఇ. ఓ. లు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్, సి ఇ. పంచాయతీరాజ్ వీళ్ళు రెంటెడ్ బిల్డింగ్సులో ఇన్‌స్టిట్యూషన్స్‌ను స్టార్ట్ చేయలేదు? ఆడి.యి.ఓ.లను, ఆ ఇన్‌ఫ్రాస్ట్రక్చరు కార్పొరేషనును, సి ఇ. పంచాయితీ రాజ్‌ని స్కేప్ గోట్ చేయడానికి వారి నెత్తిన పారేశారు. కాగితము మాత్రమే పారేశారు. కాదు అంటారా? రెంటెడ్ బిల్డింగ్సులో ఎందుకు చేయలేదు, ఈ ఇన్‌స్టిట్యూషన్సు. ప్రతి దానికి కేంద్ర ప్రభుత్వం మీద నింద వేస్తారే, నేను నింద వేస్తున్నాను ఈ రాష్ట్ర ప్రభుత్వం మీద. –20 గం. ఉదయం

శ్రీమతి వై. సీతాదేవి :—మేము డైవర్టు చేయలేదు. వారు చెప్పేదంతా అవాస్తవం. కన్‌స్ట్రక్షన్సు జరుగుతున్నాయి. రెంటెడ్ బిల్డింగ్సులో జరుగుతున్నాయి. ఇంకా ఫైనాన్సియల్ రిలీజు కాలేదు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి :—ఎక్కడ రెంటెడ్ బిల్డింగ్సులో జరుగుతున్నాయి? ఎక్విప్‌మెంటు ఉందా ? ఎంత మంది స్టూడెంట్సుని చేర్చుకున్నారు, ఎంతమంది ట్రయినీస్‌ని చేర్చుకున్నారు. వీటికి జవాబు లేదు.

శ్రీమతి వై. సీతాదేవి :— ఆ అన్ని వివరాలు సభముందు ఉంచుతాము.

Mr. Speaker :—All the detailes will be placed on the Table of the House.

శ్రీ కె. ప్రభాకరరావు :— శ్రీనివాసుల రెడ్డి గారు అడిగిన ప్రశ్న చాల వివరంగా అడిగారు. స్పెసిఫిక్‌గా ఉంది. ......

పురపాలక శాఖా మంత్రి (శ్రీ వి. రంగారావు) :—ఆయన అడిగినదెందుకు ? మీరు అడిగే ప్రశ్న అడగండి.

(ఇంటరప్షన్)

శ్రీ కె. ప్రభాకరరావు :—ఇది ఏమైనా అడివా, ఎసంబ్లీనా? ఎవరు పడితే వారు ఇంటర్ ఫీయర్ కావడం ఏమిటి ? ఈ ఫండ్స్ పంచాయితీరాజ్ చీఫ్ ఇంజనీరు దగ్గర ఇన్‌ఫాస్ట్రక్చర్ కార్పొరేషను దగ్గర పెట్టారు అన్నారు. వాళ్లు దీనిని ట్రెజరీలో పెట్టారా ? లేకపోతే నేషనలైజుడు బ్యాంకులో పెట్టారా ? ట్రెజరీలో పెడితే దానిని డైవర్టు చేయడానికి అవకాశం ఉంటుంది. ఆ విధంగా కాకుండా అది నేషనలైజుడు బ్యాంకులో పెడితే ఇంటరెస్టు కూడ వస్తుంది కాబట్టి బ్యాంకులో పెట్టినట్టుగా స్పెసిఫిక్‌గా సమాధానం చెప్పగలుగుతారా ? ఖచ్చితమైన జవాబు కావాలి.

శ్రీమతి వై. సీతాదేవి :— ట్రెజరీలోనే ఉంటుంది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రిలీజు చేసిన డబ్బులు as and when the amount is released, that will be put in the Treasury and there is no diversification. కన్‌స్ట్రక్షన్ ప్రకారం; ఆ ప్రకారమే రిలీజు చేయడం జరుగుతుంది.

శ్రీ కె. ప్రభాకరరావు :—ట్రెజరీలో పెడితే ఇంటరెస్టు రాదు. నేషనలైజుడు బ్యాంకులో పెడితే ఇంటరెస్టు వస్తుంది.

Mr Speaker :—When the Gove nment has come with specific answer that it was kept in the Treasury, what is the point where it is kept?

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— గవర్నమెంటాఫ్ ఇండియాగాని, గవర్నమెంటాఫ్ ఆంధ్రప్రదేశ్‌గాని ఫండ్సు అన్నీ కూడ ట్రెజరీలో పెట్టడమే అనవాయితీ. అందులో సందేహం లేదు. కాని గవర్నమెంటాఫ్ ఇండియా ప్రత్యేకమైన అవసరం కొరకు ప్రత్యేకమైన కాలపరిమితిలో ఉపయోగమునకు ఖర్చు పెడుతుంది. ఖర్చు అయినదా? దానికి 'లేదు' అన్నారు. ఎందుకులేదు?

శ్రీ ఎన్. టి. రామారావు :— అధ్యక్షా, 1988–89లో వినియోగించాలి, 1988–89లో 8 ఐ. టి. ఐ.లు అప్‌గ్రేడు చేయాలనిచెప్పి ఆ ఫండును

వినియోగించాలని చెప్పి జి. ఓ.లు కూడా ఇవ్వడం జరిగింది అవి నా దగ్గర ఉన్నాయి. ట్రెజరీలో ఉండడం అనవాయితీ అని ఇప్పుడే గౌరవనీయ సభ్యులు చెప్పారు. ట్రెజరీలోనే ఉంది. అప్‌గ్రేడు కోసం వినియోగపడుతుందని మీ ద్వారా వారికి సవినయంగా మనవి చేస్తున్నాను.

Sri N. Srinivasul Reddy --- Has it been done?

Sri N. T. Rama Rao :— Yes, it has been done.

(Interruption)

Sri N. Srinivasul Reddy :— No, It has not been done.

Mr. Speaker :— Let me conduct the house in a proper way. What is the use of raising 10 members and putting questions? The Chief Minister has already stated that all the G. O.s are to this affect are issued and they will be placed on the Table of the House. no further information is required. All the copies of the G. O.s will be placed on the Table of the House immediately.

Sri N. T. Rama Rao :— Sir, I am submitting all the G. O.s to you for the kind perusal of the Hon'ble Members.

Sri N. Srinivasul Reddy :–Sir, the Chief Minister, after striking of some portion in the G. O. is submitting to the Chair.

Mr Speaker :— It is too much. The Chief Minister, on the Cyclostyled G. O.s noted something, only after striking those notes, he is submitting the G. O.s for your perusal.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు:— పాయింట్ ఆఫ్ ఆర్డర్. ఇప్పుడు ఈ శాసన సభలో మనం చర్చించేప్పుడు మేము వేసిన ప్రశ్నకు సార్థకమైన సమాధానం రావాలి తప్ప ఏదో సమాధానంతో సంతృప్తి పడే సమస్య లేదు. గౌరవ ముఖ్యమంత్రిగారు ఇచ్చిన జి.ఓ. డేట్ దాదాపు సంవత్సరం అవుతోంది.

Mr. Speaker:—The G. O. was issued on 1-8-1988 and the Department has to implement it. It is for the upgradation of the I.T.Is and to expend the money thereon.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు:—7, 8 మాసాలు అయింది. అది ఎప్పుడు ఎట్లా అయింది; ఇప్పుడు ఏ స్టేజిలో ఉంది ?

Mr. Speaker:—It is not even six months. Those details are, according to the Minister, going to be placed on the Table of the House.

## దేవాలయాల సిబ్బందికి సమాన వేతనాలు

148—

*10403.—సర్వశ్రీ ఎన్. గాది లింగప్ప (గుత్తి), ఎం. కాశిరెడ్డి (కనిగిరి):—దేవాదాయ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయము తెలిపెదరా :

అన్ని దేవాలయాల సిబ్బందికి సమాన వేతన ప్రమాణాలను అమలుచేయుట కేదేని ప్రతిపాదన కలదా ?

**దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ కె. అప్పలనాయుడు):** — లేదండి.

## 1987–88 లో ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసిన వరిధాన్యపు పరిమాణము

149—

*10008 —సర్వశ్రీ పి. జనార్దన్ రెడ్డి (ఖైరతాబాద్), కె. రాంభూపాల రెడ్డి (పాణ్యం):—ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) 1987–88 లో ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసిన వరిధాన్యపు పరిమాణ మెంత;

(ఆ) దానిని ఏ ఏ రాష్ట్రాలకు ఎంతెంత ఎగుమతి చేశారు ?

**ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి (శ్రీ జి. నారాయణప్ప):—**

(అ) వరిధాన్యం ఎగుమతికి పర్మిట్లను జారీ చేయలేదు.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ కె. రాంభూపాల్ రెడ్డి :— అధ్యక్షా, ఈ రాష్ట్రంలో పండిన వరి ధాన్యం మొత్తం ఎంత ? మీరు రైసు మిల్లర్సుకి లెవీ కలెక్టు చేయడానికి ఇచ్చిన కోటా ఎంత ? ఎంత కలెక్టు చేస్తున్నారు వారి దగ్గర నుంచి, వారు వేరే రాష్ట్రాలలో అమ్ముకోడానికి మీరు వారికి ఎంత పర్మిషన్ ఇస్తున్నారు ?

శ్రీ జి. నారాయణప్ప:— అధ్యక్షా, సభ్యులు అడిగిన ప్రశ్నలో ఏ సంవత్సరానికి అని అడగలేదు.

(ఇంటరప్షన్)

1987–88 సంవత్సరంలో పాడీ పర్మిట్సు ఇవ్వలేదు అని చెప్పాను. పోతే బియ్యానికి మాత్రము పర్మిట్సు ఇచ్చాము రైస్ మిల్లర్సుకి పర్మిట్సు ఇచ్చినవి . .

శ్రీ కె. రాంభూపాల్ రెడ్డి:—రాష్ట్రం మొత్తం పండిన వరి ధాన్యం ఎంత? మీరు రైసు మిల్సు నుంచి ఎంత తీసుకుంటున్నారు ? ఎక్స్‌పోర్టు చేయడానికి మీరు ఎంత వారికి పర్మిట్ ఇస్తున్నారు ?

శ్రీ జి. నారాయణప్ప:— పర్మిట్ ఇచ్చే పద్ధతిలో లెవీ విధానం మిల్లర్సు కక......

( ఇంటరప్షన్ )

ఈ ప్రొడక్షన్ విషయం గురించి ప్రశ్న లేదు. వరి మాత్రము అడిగారు. వరి పర్మిటులు ఇవ్వడంలేదని మీకు మనవి చేశాను. మిగతా వివరాలు కావాలి అంటే వేరే ప్రశ్న వేయండి, చెబుతాను.

( ఇంటరప్షన్ )

డా. ఎం. వి. మైసూరారెడ్డి (కమలాపురం):— వరి ధాన్యము అంటే బియ్యము.

శ్రీ జి. నారాయణప్ప:— వరి అంటే పాడీ. నో రైస్.

( ఇంటరప్షన్ )

శ్రీ ఎన్. టి. రామారావు:— అధ్యక్షా, మొత్తం యీ బియ్యం పంపకం విధానంలోని అన్ని విషయాలు చెబుతాను. మొత్తం మన రాష్ట్రంలో 65 లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి ఉంది. మన సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ పాలసీ ప్రకారం 1 : 1/2, 1/2 : 1 నిష్పత్తి ప్రకారం మనం యిక్కడ 15 లక్షలు టన్నుల బియ్యం యిక్కడ లెవీ క్రింద వసూలు చేస్తామని కేంద్ర ప్రభుత్వానికి చెప్పాము. దానిలో 10 లక్షల టన్నుల బియ్యం మనకు పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ కొరకు వారు యిస్తున్నారు. మనకు కావలసిన బియ్యం సుమారు 27 లక్షల టన్నులు. కాబట్టి 10 లక్షల టన్నులు పోతే మిగతా 17 లక్షల టన్నులు బియ్యం బయట కొనాలి. ఇపుడు 1 : 1/2 అంటె ఒకటి కనుక లెవికి యిచ్చి నట్లయితే 1/2 పబ్లిక్ మార్కెటులో పెట్టి 1/2 సివిల్ సప్లయిస్‌కు యిచ్చే నిబంధన కనుక వారు పూర్తి చేస్తే వారికి ఒకటి రేషియో ప్రకారం యితర రాష్ట్రాలలో అమ్ముకోవడానికి పర్మిషన్ యివ్వబడుతుంది, ఆ పోలసీ యీనాటిది కాదు. గత 4, 5 సంవత్సరాలనుంచి అవలంబించబడుతున్న విధానం అది. కాబట్టి దాని ప్రకారంగా ఇపుడు 10 లక్షల టన్నులు పోను మిగతా బియ్యం నిల్వల విషయంలో ఒక కాబినెట్ సబ్ కమిటీని వేసి మిల్లర్సుతో బేరం కుదుర్చుకొని మిగిలినవి వారి దగ్గరనుంచి కొనుగోలు చేస్తున్నాము. ఆ విధంగా కేంద్ర ప్రభుత్వం ధర పెంచినప్పటికీ యీ రెండు రూపాయలకు కె జి. బియ్యం యివ్వడం అనేది యీ తెలుగుదేశం ప్రభుత్వం సిద్ధాంతం కాబట్టి దానిని పూర్తిగా అమలు చేయడానికి నిశ్చయంతో ఉన్నాము. 9-30 గం ఉ.

Mr. Speaker :—Already time is over. Everything here is important. There is nothing as unimportant. I need not announce every time, that time is over.

శ్రీ ఎం. బాగారెడ్డి :—ఈ సివిల్ సప్లయిస్ విషయం చాలా ముఖ్యమైన సమస్య కాబట్టి సభ్యులు మాట్లాడడానికి అవకాశం యివ్వండి.

Mr. Speaker :—You must feel satisfied and let the other items on agenda be taken.

శ్రీ ఎ. ధర్మారావు (దుగ్గిరాల) :—ఇపుడు ధాన్యం ధర క్వింటాలుకు 150 రూపాయలు యిచ్చి కొనుగోలు చేస్తున్నారు. అందువల్ల రైతుకు గిట్టుబాటు ధర రావడంలేదు. ఆ రేటు ప్రకారం చూస్తే యీ రాష్ట్రంలో బియ్యం 2.40 కె. జి. చొప్పున దొరకాలి. కాని మార్కెటులో కె. జి. బియ్యం 6 రూపాయలకు అమ్ముతున్నారు. ఇపుడు మూడు వంతుల బియ్య మార్కెటులో అమ్మడంవల్ల యితర దేశాలకు యీ బియ్యాన్ని ఎగుమ చేయడంవల్ల యీ ధరలు పెరుగుతున్నాయి. మన రాష్ట్రం బియ్యంలో సర్ప్లస్ రాష్ట్రం. అయినా రైతులకు గిట్టుబాటుధర రావడంలేదు.

శ్రీ ఎన్. టి. రామారావు:—ఇపుడు రాష్ట్రంలో 7 లక్షల కుటుంబాలక అంటే 3½ కోట్ల ప్రజానీకానికి యీ రెండు రూపాయలకు కె. జి. బియ్య అందిస్తున్నాము. ఆ విధంగా ధరలు అదుపులో పెట్టడం జరుగుతున్నది. మ దేశంలోని ఏ రాష్ట్రంలోనూ యీ విధంగా రెండు రూపాయలకు కె. జి. చొప్పు బియ్యం యివ్వలేకపోతున్నారు. మన రాష్ట్రంలోనే చేస్తున్నాము. కాబట్ ధరలు అదుపులో ఉన్నాయని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. బాగారెడ్డి :—నేను ఒక సూచన చేస్తున్నాను. నాన్ ట్రేడింగ రైసు మిల్లర్స్ వారు యీ మధ్య ఒక స్టేట్మెంటు చేసారు. వారు అందరి కూడా 3 రూపాయల చొప్పున బియ్యం సప్లయి చేస్తామని అన్నారు. మ ప్రాంతంలో అయితే 6 రూపాయలు కె. జి. చొప్పున బియ్యం అమ్ముతున్నారు కాబట్టి ముఖ్యమంత్రిగారు నాన్ ట్రేడింగు రైస్మిల్లర్సుకు సూత్రాలకు ఒప్పుకొ ఆ పథకం అమలు చేయడానికి చూస్తారా?

Mr. Speaker :—The Hon'ble Member himself has said tha they are 'non-trading mills' so they cannot trade. However, we ar supplying rice at Rs. 2/- per k. g.

శ్రీ ఎం. బాగారెడ్డి :— 3 రూపాయలకు కె. జి. చొప్పున యీ బియ్యాన్ని ఎన్.జి.ఓ. లకు, ప్యూన్సుకు, డ్రైయివర్సుకు అందరికి యిస్తామంటున్నారు. అంటే యీ 3 రూపాయలకు కి. లో బియ్యం యివ్వడానికి ప్రభుత్వం ఒప్పుకోదా

శ్రీ ఎన్. టి. రామారావు :—పేదవారికి 2 రూపాయలకే కె. జి. బియ్య యిస్తున్నపుడు అది 3 రూపాయలకంటే తక్కువ కదా?

పంచాయతీరాజ్య శాఖ మంత్రి (శ్రీ పి. చంద్రశేఖర్):—అధ్యక్షులవా ప్రశ్నకు ఒక సప్లమెంటరీ చొప్పున ఎలా చేస్తామని చెప్పిన తరువాత యింతమం లేచి మాట్లాడం ఏమిటి?

Mr. Speaker :—I have been watching all these things. It is technical point. I have not announced, that only one supplementar will be allowed. I have already announced, and I repeat tha hereafter I will stop questions at 9-30 a. m., and time will not b extended.

శ్రీ బి. బాల్ రెడ్డి :— ఈ రోజు సిటీలో సామాన్య ప్రజలకు కిలో రెండు రూపాయలకు బియ్యం దొరకడంలేదు. గ్రామాలలో చూస్తే రైతులకు గిట్టుబాటు ధర లభించడంలేదు. ఇప్పుడు సిటీలో 1000 రైస్ మిల్స్ ఉన్నాయి. వారికి ఇంతకుముందు సివిల్ సప్లయిస్ కమీషనర్ లెవిలో కొంత ఎగ్జంప్షన్ ఇచ్చారు. అదే పద్ధతి ప్రవేశపెట్టడానికి ముఖ్యమంత్రిగారు ముందుకు వస్తారా?

శ్రీ ఎన్.టి. రామారావు :— అన్నీ ఆలోచన చేస్తామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ సి. రామచంద్రయ్య (కడప) :—1989 సంవత్సరంలో మొత్తం అన్ని రాష్ట్రాలకు యీ బియ్యం సప్లయిలో సెంట్రలు గవర్నమెంటువారు 20 శాతం కట్ విధించారు. దానిని ఓవర్ కం చేయడానికి యీ ప్రభుత్వం ఏమి ప్రయత్నం చేస్తున్నది?

శ్రీ జి. నారాయణప్ప :—అటువంటి ప్రతిపాదన ఏమీ లేదు.

## ప్రభుత్వేతర ఉద్యోగులకు రాష్ట్ర గృహ నిర్మాణ మండలిచే ఋణ సదుపాయం

50—

*10052—సర్వశ్రీ వి. చందర్ రావు (కోదాడ), ఎం. కాశిరెడ్డి:— గృహ నిర్మాణ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) స్వంత స్థలాలలో ఇండ్లు కట్టుకొనే వారికి ఋణ సదుపాయాన్ని కలుగజేయుటకు రాష్ట్ర గృహ నిర్మాణ మండలి నిర్ణయం తీసికొన్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ప్రభుత్వేతర ఉద్యోగులకు కూడా ఈ సదుపాయం కల్పిస్తుందా ?

గృహ నిర్మాణ శాఖా మంత్రి (శ్రీ ఎస్. రాజేశ్వర్):—
(అ), (ఆ) ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో వుంది.

శ్రీ ఎం. కాశిరెడ్డి:— స్వంత స్థలాల ఉన్నవారికి యిల్లు కట్టుకోవడానికి ఋణాలు రూ 2 1/2 లక్షలవరకూ హడ్కో ద్వారా యిచ్చే అవకాశము కమములో ఉంది. గతములో హౌసింగు మినిష్టరుగారు కర్నాటక, యితర రాష్ట్రాలలో మాదిరిగా హవుసింగు కార్పోరేషన్ ద్వారా స్వంత స్థలాలు ఉన్న వారికి ఋణాలు యిస్తామని చెప్పారు. దాని మీద ఎప్పుడు నిర్ణయం తీసుకుంటారో మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

(శ్రీ కె. ఎర్రన్నాయుడు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ ఎస్. రాజేశ్వర్ :— అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డ్ చట్టం, 9-40 గం.
1956 పరిధిలో ఈ పథకాన్ని నిర్దిష్టంగా రూపొందించడానికి వివిధ కోణాల ఉ.
నుంచి పరిశీలించి ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోవలసి ఉంది. అందువల్ల ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

## 28-2-69 వ తేదీ నుండి వాయిదా వేయబడిన ప్రశ్న

## చిత్తూరు జిల్లా ప్రజాపరిషత్తులో నిధుల దుర్వినియోగం

26—

*10058—సర్వశ్రీ జి. యాదగిరి రెడ్డి (రామన్నపేట), సిహెచ్. రాజేశ్వరరావు, మహమ్మద్ రజబ్ అలీ పి. విఠల్ రెడ్డి, యు. నారాయణరావు (మునుగోడు):— పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) చిత్తూరు జిల్లా ప్రజాపరిషత్తులో 20 లక్షల మేరకు నిధులు దుర్వినియోగం చేయబడిన విషయం వాస్తవమేనా;

(ఆ) ఐనచో, సదరు దుర్వినియోగానికి బాధ్యులైన వ్యక్తులెవరు, వారిపై తీసుకున్న చర్య ఏమి ?

శ్రీ పి. చంద్రశేఖర్ :—అధ్యక్షా, గతంలో చిత్తూరు జిల్లా ప్రజా పరిషత్ లో నిధుల దుర్వినియోగం అని అన్నారు. అయితే తరువాత టి.జి.కె.పి. విషయం అడిగారు కాబట్టి టి.జి.కె.పి. విషయం చెపుతున్నాను. తెలుగు గ్రామీణ క్రాంతి పథం 94 కేసులలో ఎంక్వయిరీ చేయడం జరిగింది. అందులో 8 కేసులు డిఫెక్టు అని తేలింది. ఆ 8 కేసులలో రూ. 20,158-76 పైసలు మిస్ఎప్రోప్రియేషన్ జరిగిందని తెలిసింది. అందులో రూ. 18,582 తిరిగి ప్రభుత్వానికి చెల్లించడం జరిగింది. డిప్యూటీ ఇ.ఇ.లు, నలుగురు ఏ.ఇ. లపై ఛార్జ్ షీట్ దాఖలుచేయడం జరిగింది.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :—అధ్యక్షా, 94 కేసులలో 8 కేసులు మాత్రం డిఫెక్టివ్ గా వున్నాయని చెప్పారు. ఈ 94 కేసులలో ఛీఫ్ ఇంజనీర్ గారే స్వయంగా వెళ్లి విచారణ చేశారా? 8 కేసులలో దుర్వినియోగం జరిగినట్లు, అందులో 18 వేలు తిరిగి చెల్లించినట్లు చెప్పారు. కొందరిని సస్పెండ్ చేసినట్లు చెప్పారు. నేను కోరేది ఈ 94 కేసులను కూడా తిరిగి ఒక ప్రభుత్వాధికారిని పంపి విచారణ చేయిస్తారా?

శ్రీ పి. చంద్రశేఖర్ :— ఎస్.ఇ. లెవల్లో ఎంక్వయిరీ జరిగింది ఒక్క అఫీసరుచే విచారణ చేయిస్తే బాగుండదని అనేక మంది ఆఫీసర్లతో విచారణ చేయించాము వారు క్షుణ్ణంగా పరిశీలించాక 8 కేసులు బయటపడ్డాయి ఈ 8 కేసులలో 4 కేసులు కేవలం 100 రూపాయలలోపు డబ్బుకు సంబంధించినవి. మిగతా నాలుగు కేసులలో ఇప్పుడు చెప్పిన మొత్తం తేలింది. మొత్తం ఎంక్వయిరీ అయినాక అనుమానం ఉంటే తిరిగి విచారణ చేయించేందుకు తప్పక చర్య తీసుకొంటాము.

సిహెచ్. విఠల్ రెడ్డి :—94 కేసులు ఇంకా విచారణ జరగలేదు.

శ్రీ పి. చంద్రశేఖర్ :—విచారణ చేశారు.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :—ఎవరు చేశారు?

శ్రీ పి. చంద్రశేఖర్ :— ఒకే ఆఫీసరుతో చేయిస్తే బాగుండదని రకరకాల ఆఫీసర్సుతో విచారణ చేయించాము.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :— మరణించిన విజిలెన్స్ ఎస్.ఐ. నారాయణ రెడ్డిగారిని విచారణకు పంపించారు. 94 కాదు, 102 కేసులు ఉన్నాయి. ఈ 102 కేసులను ఆయన సంపూర్ణంగా విచారణ చేయలేదు. కేవలం 8, 9 కేసులలో మాత్రం విచారణ చేశారు. మిగత కేసులు అట్లాగే వున్నాయి. కాబట్టి విజిలెన్స్ అధికారులను పంపించి విచారణ చేయించేందుకు ఆదేశాలు ఇస్తారా?

శ్రీ పి. చంద్రశేఖర్ :—ఛీఫ్ ఇంజనీరును పరిశీలన చేయమని చెపుతాను. వాటిలో ఏమైనా డిఫెక్ట్సు ఉంటే విజిలెన్స్ వారిచే ఎంక్వయిరీ చేయించమని చెపుతాను.

స్వల్ప వ్యవధి ప్రశ్న—వాగ్రూప సమాధానము.

## విజయవాడ, ఆంధ్రప్రదేశ్ హెవీ మెషినరీ అండ్ ఇంజనీరింగ్ లిమిటెడ్ ఉత్పత్తి చేసిన కొన్ని వస్తువులు గల్లంతగుట :

160—ఎ

* 11060-పి. సర్వశ్రీ మహమ్మద్ జాని, వి. రాంభూపాల్ చౌదరి, ఆర్. దామోదర్ రెడ్డి (తుంగతుర్తి), డి. కె. సమరసింహారెడ్డి, పి. జనార్ధన్ రెడ్డి (శ్రీకాళహస్తి), టి. చెంచురెడ్డి:—ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) విజయవాడ, ఆంధ్రప్రదేశ్ హెవీ మెషినరీ అండ్ ఇంజనీరింగ్ లిమిటెడ్ ఉత్పత్తి చేసిన కొన్ని వస్తువులు గల్లంతైన విషయం వాస్తవమేనా;

(ఆ) ఐనచో, అందుకు సంబంధించిన వివరాలేవి?

Minister for Small Scale Industries(Sri Basheeruddin Babu Khan):-

(a) No Sir,

(b) Does not arise.

Mr. Speaker:— Sir, To the main Answer, I would like to add that no items belonging to the Andhra Pradesh Heavy Machinery Engineering Limited, Vijayawada, were missing. 9—40 గం ఉదయ.

However, 10,000 tonnes of steel was given to this Company by the Steel Plant for fabrication. This was fabricated and supplied to the authorities and some of the material was kept on the premises. Out of this 10,000 tonnes of meterial which was fabricated and received by Steel Plant, everything was checked. It was placed at

the site. Out of this 170 tonnes of this fabricated meterial was found missing when the erection was taken up. The Steel Plant area is 10,000 acres, and when erection started, and for foundation when the earth was removed, the meterial was buried under this mud from foundation. Thus, this 170 tonnes of fabricated material was found missing.

శ్రీ మహమ్మద్ జానీ :— అధ్యక్షా, షార్టు నోటీస్ క్వశ్చన్‌కు కూడా సమాధానం ఇవ్వలేని పరిస్థితి ఉండటం దురదృష్టకరమైన విషయం అని ముందుగా చెపుతున్నాను. ఇందులో మూడు సప్లిమెంటరీస్ అడగదలచుకొన్నాను. దయ చేసి వారిని అంగీకరించమనండి. 1986లో రూ. 16.95 లక్షల విలువచేసే 169.49 టన్నుల ఫాబ్రికేటెడ్ ఐటమ్స్-క్లీనింగ్ ప్లాంట్, డోలమైట్ క్రషింగ్ ప్లాంట్, ఫ్యూయల్ స్టోరేజ్, రీసివింగ్ బిట్స్-మిస్ అయినట్లు 1987 అక్టోబరులో జరిగిన ఆడిట్‌లో తేలిందా? దీనిపై విచారణ కూడా జరగలేదని ఆడిట్ రిపోర్టులో పేర్కొనడం నిజమేనా? ఐటమ్స్ మిస్ అయినట్లు పోలీసు కంప్లెయింట్ ఇవ్వని మాట వాస్తవమేనా? అంతేకాకుండా అక్టోబరు 1985లో 1.5 లక్షల రూపాయలు ఖరీదుచేసే 11.64 టన్నుల లైన్-ప్లేట్స్ దొంగిలింపబడిన మాట కూడా వాస్తవమేనా?

Sri Basheeruddin Babu Khan :—Out of 170 tonnes of fabricated material, certain components could be put at places when erection takes place. The missing items are of small nature.

The work started in 1973. Most of the work has been done. Bills have been paid to Steel Authorities. There is no loss to Company., because there is a component for burning and end losses. At the time of final payment this item would be adjusted.

As far the complaint it was lodged under section 379 IPC on 6-2-87. And the Company made a claim to Insurance Company on 11-7-1987.

Sri Mohammed Jani :—Is it not a fact that 170 tonnes of items worth Rs. 16 lakhs was found missing from the premises of Andhra Pradesh Heavy Machinery and Engineering Limited Vijayawada. There had been no complaint made to the Police. These details are mentioned clearly in the Audit Report of the Comptroller and Auditor General of India, for 1986-87 (page 106). The Minister may go through this report.

Is it a fact that the Company did not report the incidence of theft of material to Police? This was in October, 1987.

Again in 1985, 11 64 tonnes of line-plates were also found missing. No action has been taken. If any action has been taken, the Minister may inform the House.

Sri Basheeruddin Babu Khan :—Sir, the departmental enquiry was conducted. The Deputy General Manager was suspended at that time itself. The Report has been submitted to the Government. It is under consideration. Final Report has been prepared and not submitted. I am sorry, I stand corrected. The Report has been prepared and it has to be submitted, to the Government.

Sri D.K. Samarasimha Reddy :-Sir, the Hon'ble Minister probably has not done enough home-work. The Hon'ble Minister has been trying to tell this House that the Company has started production in the year 1973. Sir, let him look into the files. He will know that the Company has been incorporated itself in the year 1966 in collaboration with APIDC NIDC, and IDBI. It went into production in the year 1983.

Sri Basheeruddin Babu Khan :— I mean, it is 1983, I stand corrected.

Sri D.K. Samarasimha Reddy :—Sir, what was its share capital? What was its paid up capital and what was the loss and what is the value of the share capital now of the Company, to-day? Is it not a fact that the value of company i.e., loss and cost of the company, because of all these losses and all these mischief that has been taken place, has declined from Rs. 10 to Rs. 1.12 paise? It is not a fact? All these came to the light only when the Comptroller and Auditor General of India conducted investigation into the entire affairs of the Company. We were confident that if we put an enquiry into it, it will not be allowed. So, we had to bring in this form of a notice, and when the answer came from the Hon'ble Minister, you may just see Sir, it is a Short-Notice Question. It is a Starred Question. When a Short Notice Question comes, is this the way the answer to be given and is this the way as to how the Hon'ble Minister has to answer on the Floor of the House? Sir, please look at page 116 as my friend referred just now. Iam reading the relevant lines only.

"The Company also did not have any system of periodical verification of the items lying at the site. No investigation has been conducted, (Sir, no investigation was conducted,) to ascertain the cause of this incident in spite of security arrangements."

That is the finding of the Auditor General.Sir, has the Minister gone through the Report of the Comptroller and Auditor General? What action does the Minister propose to take to rectify the issue?

Sri Basheeruddin Babu Khan :—Sir, I have already stated that the Steel Plant area is a massive one and there are several contractors and